ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి ISSN:3048-5908

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

పర్యాటక యాత్ర ఏర్పాట్లు జాగ్రత్తలు

డా. తన్నీరు సురేశ్,

సహాయ ఆచార్యులు(తెలుగు),ప్రభుత్వ డిగ్రీ& పీ.జీ. కళాశాల, లక్సెట్టిపేట ,జిల్లా: మంచిర్యాల , తెలంగాణ రాష్ట్రం

Article Received: 03/10/2025
Article Accepted: 06/11/2025
Published Online: 08/11/2025
DOI:10.53414/Sahithyatharangini.2025.2486

సంక్షిప్తం: *"విహారయాత్ర – ఒక అనుభవయాత్ర"* అనే ఈ వ్యాసం, పర్యటన మనిషి జీవితంలో కలిగించే ఆత్మీయమైన మార్పులను, అవగాహనను, మరియు విజ్ఞానాన్ని సునిశితంగా వివరిస్తుంది. రచయిత తనకు అనుభవమైన పదమూడు రాష్ట్రాల యాత్రల ఆధారంగా, ప్రయాణం కేవలం వినోదం మాత్రమే కాక, అది ఒక విద్యా యాత్రగా కూడా నిలుస్తుందని స్పష్టం చేస్తున్నారు. ఈ వ్యాసంలో యాత్రా ప్రణాళిక, బడ్జెట్, అవసరమైన వస్తువుల సిద్ధత, ఆరోగ్య సంరక్షణ, భద్రతా జాగ్రత్తలు వంటి అంశాలపై ప్రయోజనకరమైన సూచనలు ఇవ్వబడ్డాయి. విహారయాత్రలో క్రమశిక్షణ, ఆసక్తి, పరిశీలన, మరియు సానుకూల దృక్కోణం ఎంత ముఖ్యమో ఈ వ్యాసం చర్చిస్తుంది. చివరగా, ప్రతి యాత్ర మన జీవితాన్ని సుసంపన్నం చేసే ఒక అనుభవ పాఠమని రచయిత తాత్త్వికంగా నిర్ధారిస్తున్నారు.

కీలక పదాలు: పర్యాటక స్థలాల ఎంపిక ప్రయాణ ఏర్పాట్లు, జాగ్రత్తలు, వసతి సౌకర్యాల వినియోగం, పర్యాటక స్థలాల సందర్శన, జాగ్రత్తలు ఆర్థిక, ఆరోగ్య, సామజిక, సన్నద్ధత. ఆహారం, సంస్కృతి మొదలైన విశేషాలు. యాత్రకు ముందుస్తరి ఏర్పాట్లు. యాత్రలో జాగ్రత్తలు, యాత్ర అనంతర సూచనలు.

1. పరిచయం:

పర్యాటక స్థలాలు సందర్శించడం టూర్ పేరిట కొత్తప్రదేశాలను చూడటం అనేది ఒక గొప్ప అనుభూతిని ఇస్తుంది అందుకే విహార యాత్రలు అయినా విజ్ఞాన యాత్రలు అయినా తీర్థయాత్రలు అయినా మనిషిని ఉత్తేజితం చేసే అంశాలు

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

అయ్యాయి. పేరు ఏదైనా మనిషి కొత్త అనుభవాన్ని పొందడం వీటి ప్రత్యేకలక్ష్యం. అందుకే ప్రముఖ కవి ఈమెలా జోలా అంటాడు "Nothing develops intelligence like travel." నేను దాదాపు 13 రాష్ట్రాలు తిరిగిన అనుభవంతో టూర్లకు వెళ్లేవారికి సహాయకరంగా ఉంటుంది అని కొన్ని వివరాలను అందించడానికి ఈ వ్యాసం రాయడం జరుగుతుంది. నాకు ఎదురైనా అనుభవాలే అందరికి ఎదురవుతాయని కాదు కానీ దాదాపు ఇలాంటి అనుభవాలు సమానంగా ఎదురవుతాయి కాబట్టి విహార యాత్రకు వెళ్ళేవారికి ఇందులో చెప్పబోయే అంశాలు ఉపయోగంగా ఉంటాయి.

2. పరిమితులు: ఇది భారతదేశంలోని యాత్రలకు సంబంధించినది మరియు ప్రత్యేకించి మిడిల్ క్లాస్ వాళ్ళను దృష్టిలో పెట్టుకొని రాసేది. ఈ రెండు పరిమితులు వ్యాస విషయానికి ఉన్నాయని గమనించాలి. వ్యాసంలో విహారయాత్ర, పర్యాటకయాత్ర, టూర్ అనేవి సమానార్థకంగా ఉపయోగించిన పదాలే. ఒక్కోసారి ఒక్కో పదం వాడటం జరిగింది.

3. పర్యాటక యాత్ర ముందస్తు ఏర్పాట్లు:

పర్యాటక యాత్రకి వెళ్ళడానికి సిద్ధమయ్యే ముందు ఆ విషయాన్ని మీ పరిచయస్తులకి చెప్పాలి ఎందుకంటే ఎవరికైనా వస్తామని ఆసక్తి ఉంటే వాళ్ళు మీకు తోడవుతారు. ఒకరికన్నా ఎక్కువ అనేది బలమే అవుతుంది. చాలామంది వస్తాము అంటారు కానీ చివర్లో రారు అంతమాత్రాన నిరాశ పడవద్దు ఇతరుల కోసం మన ప్లాన్ మార్చుకోవడం, రద్దు చేసుకోవడం చేయద్దు.

3.1 ప్రయాణం ఏర్పాట్లు, రిజర్వేషన్: విమానం, ట్రైన్, ప్రైవేట్ కార్, సొంత వెహికల్ ఇలా ఏదైనా సరే ముందుగా రిజర్వేషన్ చేసుకోవడం ఉత్తమం. తిరుగు ప్రయాణంతో సహా ముందే ప్లానింగ్, బుకింగ్ చాలా అవసరం. కొన్ని ట్రైన్స్ అయితే లింక్ ఉంటాయి. వాటిని. జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాలి బ్రేకింగ్ ట్రైన్స్ రెండు ట్రైన్స్ మధ్యన తగినంత గ్యాప్ టైమింగ్ ఉండేలా చూసుకోవాలి. విమానాల్లో లగేజీ నిబంధనలు ఉంటాయి వాటిని సరి చూసుకోవాలి.

3.2 సంఖ్యా సమూహ వర్గాలు

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

పర్యాటకయాత్రకి ఒంటరిగానా? కుటుంబంతోనా స్నేహితులతోనా సహఉద్యోగులతోనా ఎలా వెళుతున్నాము అనేది చాలా ప్రధానం వెళ్లే వర్గాన్ని బట్టి మనం పర్యాటకయాత్ర సిద్ధం చేసుకోవాలి. ఉదాహరణకు ఒంటరిగా కుటుంబంతో కన్నా ఇతరులతో వెళ్ళినప్పుడు బడ్జెట్ విషయాలు వెళ్ళవలసిన స్థలాలు విషయాలు ఖచ్చితంగా అందరికి సరైన సమాచారం తెలియడం ముఖ్యం. కుటుంబంతో వెళ్ళినప్పుడు కుటుంబంలో చిన్నపిల్లలు పెద్ద వయసు వారు ఉంటే ప్రత్యేక ప్రణాళిక అవసరమవుతుంది. చిన్నపిల్లలు లేనప్పుడు వెళ్లే ప్రయాణంకానీ, వెళ్లిన స్థలంలో ప్రదేశాలు చూడటానికి ఉదయం ఏడు గంటల నుండే ప్లాన్ చెయ్యాలి. చిన్నపిల్లలు ఉంటే మాత్రం ఇలా తొందరపడద్దు. చిన్నపిల్లలకు సరైన నిద్ర అవసరం లేకపోతె వాళ్ళు టూర్ మధ్యలో ఇబ్బందికి గురై, మనల్ని కుడా ఇబ్బంది పెడుతారు. కనుక చిన్నపిల్లలు ఉన్నప్పుడు వాళ్ళకి హాయిగా నిద్ర సరిపోయక ప్లాన్ ప్రారంభించాలి. ఆలస్యం అయి ఒక రెండు స్థలాలు తక్కువ చుసినా ఫర్లేదు వాళ్లు ఏడవకుండా ఉండటం ముఖ్యం. పెద్దవయసు వారు ఉన్నప్పుడు రాత్రి ప్రయాణాలు పెట్టుకోకూడదు.

అజంతా , ఎల్లోరా గుహాలయాల విజ్ఞాన విహార యాత్రలో శిష్యులతో వ్యాసకర్త

3.3 మెడికల్ కిట్

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

మనం పర్యాటకంయాత్రకి వెళుతున్నప్పుడు కనీస ఆరోగ్య ఔషదాలు ఉంచుకోవాలి ఉదాహరణకు తలనొప్పి, జలుబు, కడుపునొప్పి, అజీర్ణం, విరేచనాలు ఇలాంటి వాటి మాత్రలు ఒక కిట్ గా సిద్ధం చేసుకొని వెంట తీసుకెళ్ళాలి. పారా సిటిమాల్, జండు బాం , జిందా తిలిస్మాత్ , విక్స్ అనేవి తప్పనిసరిగా ఉండాలి. వెళ్ళిన చోట మన శరీరానికి అవసరం అయిన రీతిలో మందులు దొరక్క పోవచ్చు ఒకవేళ బీపీ షుగర్ దీర్ఘ వ్యాధులు ఉంటే రోజువారీగా ఉపయోగించే ఔషధాలు తప్పనిసరిగా ఉంచుకోవాలి.

3.4 ఎంక్వయిరీ నోట్స్

పర్యాటక స్థలానికి వెళ్ళే ముందే ఆ ప్రదేశానికి చేరుకోవడం అక్కడ చూడవలసిన స్థలాలు, చెయ్యవలసిన పనులు, తిరిగి రావడం గురించి అంతర్జాలంలో ముందే చూసి నోట్స్ రాసుకోవాలి. దీనికోసం మేక్ మై ట్రిప్ ,ట్రిప్ అడ్వయిజర్, ప్రముఖ యూట్యూబర్లు చేసే వీడియోలు సహకరిస్తాయి. భారత దేశంలోని చాలా స్థలాల గురించి తెలుగులో నందాస్ జర్నీ అనే ఛానల్ సరైన ఇన్ఫర్మేషన్ తో ఉంటుంది. ఇలాంటి జన్యూన్ వాటికే ప్రాధాన్యం ఇవ్వాలి. చాలా మంది వీడియోలు చూస్తారు నోట్స్ రాసుకోరు. అక్కడికి వెళ్ళాక అవసరం అయితే మళ్లీ ఇంటర్నెట్ వాడవచ్చు అనుకుంటారు. కానీ వెళ్లిన చోట మీ మొబైల్ లో సిగ్నల్ రాకపోతే ఇబ్బంది పడతారు లోకల్ ఆటో వాళ్ళు టాక్సీ వాళ్ళు మనం సెర్చ్ చేసుకునేంత సమయం ఇవ్వరు కొందరికి వాళ్లు రిటన్ ఎక్కబోయే ట్రైన్ పేరు కూడా తెలియదు. మెబైల్ నే నమ్ముకుంటే సిగ్నల్, డేటా, బ్యాటరీ వంటి ఇబ్బందులు తప్పవు కనుక ముఖ్యమైన వివరాలూ చిన్న నోట్ బుక్ లో రాసుకోవాలి.ముందు ఎంక్వయిరీ చేసిన సమచారం ఉన్నది ఉన్నట్టుగా ట్యాలీ కాకపోవచ్చు కంగారు పడద్దు లోకల్ పీపుల్ ని అడిగి కను కోవడం మార్పు చేర్పులు చేసుకోవడం మంచిది.

3.5 నగదు:

మీరు విహారయాత్రకు వెళ్లేప్పుడు హార్డ్ క్యాష్ ఉంచుకోవాలి. అది కూడా 200, 100, 50.20 ఇలా డిఫరెంట్ డినామినేషన్ లలో చిల్లర అందుబాటులో ఉంచుకోవాలి. ఇందుకోసం మీరు ముందు రోజే మీ అకౌంట్ ఉన్న బ్యాంక్ కి వెళ్ళి వాళ్ళకి కారణం చెప్పి చిల్లరగా కనీసం 10 వేలకు తక్కువ కాకుండా తీసుకొని దగ్గర

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

ఉంచుకోవాలి. మీరు వెళ్లిన చోట పెద్ద కరెన్సీ వల్ల చిల్లర సమస్య వస్తుంది. అలాగే క్యూ ఆర్ కోడ్,UPI పేమెంట్ పైన పూర్తిగా ఆధార పడవద్దు ఫోన్ సిగ్నల్, బ్యాటరీ రీఛార్జ్ సమస్యలు ఉంటాయి. పైగా ఎక్కువ వర కు టూరిస్ట్ ప్రదేశాల్లో టాక్స్ తగ్గించుకోవడం కోసం చాలా మంది చిన్న వ్యాపారులు డిజిటల్ చెల్లింపు అందుబాటులో ఉంచరు. క్యాష్ ఖచ్చితంగా అవసరం పడుతుంది. కొన్ని హోటల్స్ లాడ్జ్ లలో క్యాష్ పేమెంట్ అయితే కొంత బార్ గేనింగ్ ద్వారా తక్కువ ధర తీసుకోవటం నేను చూశాను మనకు పోయిన చోట ఒక రెండు వందలు తగ్గినా మంచిదే కదా.

మరో ముఖ్య విషయం ఏమంటే మన దగ్గర ఉన్న నగదును రెండు భాగాలు చేసి ఒక భాగం హోటల్ లోనే లగేజ్ లో లేదా లాకర్ లో పెట్టాలి మొత్తం లోకల్ ట్రిప్ కి వెళ్ళే ప్పుడు తీసుకుపోవద్దు. ఎందుకంటె పోయిన చోట పొరపాటున పర్స్ పోవడం, దొంగతనం జరగడం అనేది ఎదురైతే క్యాష్ కి ఇబ్బంది పడకుండా హోటల్ లో కొంతయిన పెట్టుకొని వెళ్ళాలి. అంతే కాకుండా మనం బయటకు వెళ్ళినప్పుడు ఖర్చు ఒక్కరే చుసుకున్నా కనీసమొత్తం రూపాయలు అందరి దగ్గరా పెట్టాలి ఒకవేళ వెళ్లిన చోట రష్ లో దారి తప్పి పోతే హోటల్ వరకు రావడానికి సహాయ పడుతుంది.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

3.6 మన వయసు అభిరుచి అనుసరించి విహారయాత్ర స్థలాలను ఎంచుకోవాలి

సాధారణంగా పర్యాటక స్థలాల్లో ఆధ్యాత్మిక స్థలాలు, చారిత్రక స్థలాలు, ప్రాకృతిక స్థలాలు అనే బేధాలు ఉంటాయి. ఇందులో మీరు పెరిగిన స్థలం, అభిరుచి ఆధారంగా ఎన్నుకోవాలి. ఉదాహరణకు ఆదిలాబాద్ అడవుల్లో ఉన్న గ్రామాల్లో పెరిగిన వ్యక్తికి ఊటీ వంటి ప్రకృతి చెట్ల స్థలాలు చూడటం ఎందుకు? హైదరాబాద్ లాంటి నగరంలో పుట్టిన వ్యక్తి ప్రకృతి స్థలాలు ఎంచుకోవాలి. బెంగుళూర్ వెళ్ళి కొత్తగా ఏమి చూస్తాడు. చూసినా ఏమి ఫీల్ అవుతాడు. పల్లెల్లో పెరిగిన వ్యక్తి శిల్పారామం చూసి ఏమి చేస్తాడు. పల్లెలో నిజమైన ఎడ్లను, గుడిసెలను చూసిన వ్యక్తికి శిల్పారామంలోని ఆర్టిఫిషియల్ గుడిసెలు, మైనపు ఎడ్లు కొత్తదనం అవుతాయా ? తిరుపతిలో పెరిగిన వ్యక్తి రామేశ్వరం పోవడం ఇలా…. కాబట్టి వీలయినంత వరకు విభిన్నతను ఎంచు కోవడం మంచిది.

3.7 అపోహలు అబద్ధాలు

పర్యటక యాత్రల స్థలాల ఎంపికలో కొన్ని అపోహలు, మూఢనమ్మకాలు ప్రచారం అవుతాయి వాటిని పక్కన పెట్టాలి. ఉదాహరణకు గోవా అంటే అది తాగుబోతులు పబ్బులు ఎంజాయి చేసే కల్చర్ అని అలాంటి తాగే అలవాటు ఉన్నవారు మాత్రమే గోవా వెళ్ళాలి కుటుంబం సభ్యులతో వెళ్ళోద్దు అనుకుంటారు. కానీ అది అపోహ మాత్రమే గోవా ఒక ప్రాకృతిక సమ్మోహనం అక్కడి నేచర్ ని ఎంజాయి చేయడానికి ఎవరైన వెళ్ళవచ్చు. అమృత్ సర్ అనేది కేవలం సిక్కు మతస్తులు మాత్రమే వెళ్ళాలి ఇది కూడా అబద్ధం ఎవరైన అమృత్ సర్ గురుద్వారా దర్శనం చేసుకోవచ్చు. అక్కడి ఆధ్యాత్మికతను ఫీల్ కావచ్చు. అలాగే కాశీ అనేది తండ్రి చనిపోయిన వాళ్ళే వెళ్ళాలి ఇది కూడా తప్పే కాశీ ఒక జీవన గమ్యం ఎప్పుడైనా చూడవచ్చు, ఇలా ఎన్నో అపోహలు మూడనమ్మకాలు వ్యాప్తిలో ఉంటాయి. వాటిని హేతువాద, శాస్త్రీయ దృష్టితో ఆలోచించి నిర్ణయించుకోవాలి. కొన్ని సరైనవి ఉంటాయి ఉదాహరణకు ప్రయాగ క్షేత్రంలో పిండ ప్రధానం మరియు వేణి దానం ఒకరోజు చేయకూడదు ఇలాంటివి సరైనవి వీటిని పాటించాలి. ఏది ఆచారం ఏది మూఢ నమ్మకం అనేది జాగ్రత్తగా చూసుకోవాలి.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

అమీన్ మాలౌఫ్ అన్నట్లు "అన్ని సముద్రాలను, అన్ని సరిహద్దులను, అన్ని దేశాలను, అన్ని నమ్మకాలను దాటి చాలా దూరం వెళ్ళడానికి ఎప్పుడూ వెనుకాడకండి." -

హిమాచల్ ప్రదేశ్ లోని దలైలామా ఆశ్రమంలోని బుద్ధుని ప్రతిమ

4. పర్యాటక ప్రదేశాల్లో జాగ్రత్తలు:

మనం యాత్రకి వెళ్లిన చోట ఎలాంటి పనులు చేయాలి, చేయకూడదో చూద్దాం

4.1 వసతి:

వెళ్లిన చోట మీ బడ్జెట్ ని బట్టి అక్కడ గడిపే సమయం బట్టి హొటల్, లాడ్జ్, రెస్ట్ రూం, తీసుకోవాలి ప్రతి చోట బేరాలాడాలి ఎందుకంటె టూరిస్ట్ ప్రదేశాల్లో ఫిక్స్డ్ రేట్లు అనేవి ఉండవు. సీజన్, అన్ సీజన్ బట్టి ధరల్లో మార్పులు ఉంటాయి. ఒకవేళ వెళ్ళే ట్రిప్స్ లో ఏదైన స్థలంలో పడుకోవడం లేనట్లయితే రూం తీసుకోవద్దు. ప్రెష్ అప్ అయ్యే సౌకర్యాలు మాత్రమే చూడాలి. క్లాక్ రూం, లాకర్ రూం వాటిని ఉపయోగించాలి. నిద్రించేది ఉంటేనే రూమ్ తీసుకోవటం మంచిది. సౌకర్యాలు ముందే చెక్ చేసుకోవాలి. రూం మరియు బాత్ రూం వాటర్ చెక్ చేసిన చూసిన తర్వాతే డబ్బు చెల్లించాలి. వేడినీళ్లు కావాలి అనుకుంటే ముందే ఎంక్వయిరీ చేయాలి. ఈ మధ్యన చాలా మంది ఆన్లైన్ లో ముందే బుక్

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

చేసుకుంటున్నారు. ఇది మంచిదే కాకపోతే డైరెక్ట్ గా వెళ్తే కాస్త తక్కువలో దొరకవచ్చు. కానీ లగేజ్ తో తిరిగి వెతుక్కోవలసి వస్తుందని గుర్తుంచుకోవాలి. ఏది కంఫర్ట్ అనేది ఎవరికి వారు నిర్ణయించు కోవాలి.

వీలయినంత వరకు రైల్వేస్టేషన్ పరిసరాల్లో ఉండాలని చూస్తారు కానీ లోకల్ ప్రదేశాలను కవర్ చేసే ప్రధాన కూడళ్ల వద్ద రూమ్స్ తీసుకోవడం మంచిది దీని వల్ల లోకల్ ట్రాన్స్ పోర్ట్, మార్కెట్, లోకల్ స్థలాలు అందుబాటులో ఉంటాయి ట్రాఫిక్ సమస్య ఉండదు. ఒకవేళ రైల్వే స్టేషన్ వద్ద తీసుకోవలసి ఉంటే మొదటి ప్లాట్ ఫామ్ కన్నా చివరి ప్లాట్ ఫాం అంటే రైల్వే స్టేషన్ బ్యాక్ సైడ్ హోటల్/లాడ్జ్ లు తక్కువ ధరల్లో లభిస్తాయి.

చాలావరకు పర్యాటక స్థలాల్లో తక్కువ ధరల్లో దొరుకుతాయఅని ఆ స్థలానికి దూరంగా వసతి తీసుకుంటారు. ఇది తప్పు, మనం వెళ్లిన స్థలంలో ఏది ప్రధాన స్థలమో దానికి అందుబాటులో ఉండాలి. దూరంగా ఉంటే ఎక్కువ సేపు నిద్ర పోవడం రెడీ కావడం చేస్తాం. అదే ప్రధాన స్థలానికి దగ్గరగా ఉంటే ఆ స్థలంలోని రెగ్యులర్ యాక్టివిటీల ప్రభావం మనకు వినిపిస్తూ తొందరగా హోటల్ నుంచి బయటకు వెళ్లి సందర్శన ప్రారంభం చేయాలి అనిపిస్తుంది. ఉదాహరణకు నేను రెండవసారి కాశీ ప్రయాణం వెళ్ళినప్పుడు కాశీకి దూరంగా మేము దిగిన రైల్వే స్టేషన్ మొఘల్ సరాయిలో వసతి తీసుకున్నాం, ఉదయం హోటల్ లో రెడీ అయి కాశీ వెళ్లేసరికి ఆలస్యమయింది. అదే కాశీలోనే వసతి తీసుకుంటే తెల్లవారు ఝాము నుండే అక్కడి శబ్దాలు బయటి వాతావరణం మమ్మల్ని తొందరగా బయటకి వెళ్లి సందర్శన ప్రార0భించడానికి ప్రేరణ అయ్యేవి.

చాలా మంది హోటల్/లాడ్జ్ నుండి లోకల్ ప్రాంతాలు చూడ్డానికి వెళ్లేప్పుడు రూం కీస్ వెంట తీసుకుని వెళ్తారు. ఇది తప్పు రూం కీస్ లాడ్జ్ కౌంటర్ లోనే ఇచ్చి వెళ్ళాలి. రూం కాపలా కాయడం వారి బాధ్యతే. మనం బయటకు వెళ్ళినప్పుడు కీస్ ఎక్కడైనా మిస్ కావచ్చు. మనం బయటకు వెళ్లిన సమయ.లో హౌస్ కీపింగ్, బాత్ రూం క్లీనర్ లు వచ్చినప్పుడు మీరు కీస్ ఇవ్వకపోతే రూంని శుభ్రం చేయరు. రాత్రి వచ్చాక ఇబ్బంది అవుతుంది. క్యాష్ కానీ విలువైన

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

వస్తువులు కానీ తీస్తారని అనుకోవద్దు అలా చేయరు. అంతగా నమ్మకం లేకపోతే లాడ్జ్ లో మనం దిగిన రూంలో చిన్న లాకర్, బీరువా ఎదో ఒకటి ఉంటుంది దానికి తాళం వేసుకోవచ్చు. కానీ రూం కీస్ వాళ్ళకు ఇవ్వటమే మంచిది. టీ, టిఫిన్, షాంపూ కాస్మొటిక్స్ ఇలా ఏవైనా చిన్న పాటి వస్తువులు లాడ్జ్ సర్వీసు బాయ్ కావలసినవి తెచ్చిఇస్తాడు అంతకన్నా మీరే నాలుగు అడుగులు వేస్తే వేడి టీ తాగి చక్కగా కావలసినవి కొనుక్కొని రావచ్చు బాయ్ తెచ్చే వస్తువులు మీకు నచ్చవచ్చు నచ్చక పోవచ్చు. వసతి నీట్ గా ఉండాలి సామజిక భద్రత చాలా ముఖ్యం అది గమనించాలి.

మహాబలిపురం గుహాలయాల్లో వ్యాసకర్త

4.2 విజిటింగ్ కార్డు లోకల్ గుర్తులు:

మనం దిగిన లాడ్జ్ హొటల్ విజిటింగ్ కార్డ్ తప్పకుండా తీసుకొని పర్స్ లో పెట్టు కోవాలి ఎందుకంటె లోకల్ ఆటో వాళ్ళకి టాక్సీ వాళ్ళకు చెప్పడానికి లోకల్ వాళ్ళను అడిగి దారి తెలుసు కోవడానికి హెల్ప్ అవుతుంది. మనం దిగిన ప్రాంతంలో ల్యా0డ్ మార్కులు హొటల్ వాళ్ళని అడిగి తెలుసుకొని రాసుకోవాలి లేదా గుర్తు0చుకోవాలి ఉదాహరణకు మైసూర్ లో చిక్క గడియార సెంటర్ , మనాలి హిడింబా టెంపుల్ రోడ్ ఇలా, …

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

4.3 లోకల్ ట్రాన్స్ పోర్ట్, సైట్ సీయింగ్, విహార యాత్రలో వెళ్లిన చోట తిరగడానికి పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ వాడుకోవచ్చు లేదా ప్రైవేట్ వెహికిల్ మాట్లాడు కోవచ్చు. అయితే మీరు ఎంతమంది ఉన్నారు అనేదాన్ని బట్టి నిర్ణయించు కోవాలి. ఉదాహరణకి ఇద్దరే ఉంటే ప్రైవేట్ వెహికిల్ వృధా పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్, షేరింగ్ వెహికల్స్ బెటర్. అదే 5గురు అంతకన్నా ఎక్కువ అయితే వెహికిల్ మాట్లాడు కోవడం బెటర్ ఎందుకంటె పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ లో ఎక్కువ మంది ఎక్కడం దిగడం అందరూ వచ్చారా లేదా చెక్ చేసుకోవడం కష్టం. అందరికీ చెల్లించే ధర లోనే వెహికిల్ కూడా దొరుకుతుంది కాబట్టి మీరు సౌకర్యంగా వెళ్ళచ్చు రావచ్చు. మీరు ఆ టూర్ కి సొంత వెహికిల్ లో వెళ్లినా కూడా కొండ ప్రాంతాలు అయితే అక్కడి లోకల్ వెహికిల్స్ నే ఉపయోగించాలి లేదా డ్రైవర్ ని మాట్లాడు కోవాలి. ఈ మధ్యన చాలా ప్రాంతాల్లో బైక్ రెంటల్ కూడా అందుబాటులో ఉంటున్నాయి.

లోకల్ ప్రదేశాలు (సైట్ సీయింగ్) చూడటానికి వెళ్ళేటప్పుడు చిన్న బ్యాగ్ ప్రత్యేకంగా ఉండాలి. ఎక్కువ బరువు లేకుండా ఫోన్ వాటర్ బాటిల్ క్యాష్ వాలెట్/పర్స్ పవర్ బ్యాంక్ పట్టేల ఉండాలి అది కూడా చేతులతో పట్టుకునే అవసరం లేకుండా భుజంపై వేలాడే విధంగా ఉండాలి. ఫోటో దిగినప్పుడు ఎక్కువ కనిపించకుండా తక్కువ మందం గల హ్యాంగ్ ఉంటే మంచిది.

టూర్ లో సైట్ సీయింగ్ కోసం చిన్న బ్యాగ్

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

చూడటానికి వెళ్ళిన చోట అవసరం అనుకుంటే గైడ్ ను మాట్లాడు కావాలి కాకపోతే గైడ్ కి లోకల్ వ్యాపారులకు ఒప్పందం ఉంటుంది మిమ్మల్ని అనవసరంగా వస్తువులు కొనిపించాలని చూస్తారు దాని పట్ల జాగ్రత్తగా ఉండాలి. మొహమాటం విడిచి నాకు వద్దు అని చెప్పాలి. బులంద్ దర్వాజా వెళ్ళినప్పుడు మా గైడ్ ప్రతిసారి లోకల్ వ్యాపారుల దగ్గరికి తీసుకువెళ్లి వస్తువులు కొనమని చెప్పి విసిగించాడు.

4.4 ప్రత్యేకంగా అనుభవించాలి

ఒక్కో స్థలానికి ఒక్కో ప్రాధాన్యత ఉంటుంది. ఆ స్థలానికి వెళ్ళినప్పుడు ఆ విశేషాలను అలాగే చూడాలి. ఉదాహరణకు అమృత్ సర్ స్వర్ణదేవాలయం మధ్యాహ్నం కన్నా రాత్రి చంద్రుని వెన్నెల ఉన్నప్పుడు అద్భుతంగా ఉంటుంది. అలాగే ప్రయాగలో త్రివేణీ సంగమంకి వెళ్ళే పడవ ప్రయాణం వర్ణించ వీల్లేని అనుభూతిని ఇస్తుంది. అరకు రోడ్డు మార్గం కన్నా రైలు ద్వారా సొరంగాల్లో చేసే ప్రయాణం ఉత్తేజంగా ఉంటుంది. కేరళ బోటు హౌస్ , గోవా వాటర్ యాక్టివిటీస్ ప్యారా రైడ్ , ఊటీ నుండి మెట్టుపాలెం టాయ్ ట్రైన్ జర్నీ ఇలా ఆ స్థలానికి ఉన్న ప్రత్యేకతలు అనుభవించాలి. ఇక్కడ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకోవాలి.

అమృత్ సర్ స్వర్ణ దేవాలయం రాత్రి వెలుగుల్లో

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

4.5 అత్యుత్సాహం అసలే వద్దు

మనం వెళ్ళే విహారయాత్ర ఎన్ని రోజులు అన్నది ప్రధానం. మూడు కానీ అయిదు రోజులు కానీ ఉంటే చాలామంది చేసే తప్పు వెళ్ళిన యాత్రలో మొదటి రోజే ఎక్కువ ఖర్చు చేస్తారు భోజనాలు, కొనే వస్తువుల కొనుగోలు, ఎక్కువ స్థలాలు అనవసర స్థలాల సందర్శన ఇలా అత్యుత్సాహం చూపుతారు. దీనివలన మిగిలిన రోజులకు డబ్బు ఇబ్బంది అవుతుంది అందుకే ఇలాంటి మొదటిరోజు అత్యుత్సాహం కూడదు. అయిదు రోజుల యాత్రను దృష్టిలో ఉంచుకొని మొదటి రోజునుండే ఖర్చులు నియంత్రించాలి అవసరం అయినవి, ఆ స్థలంలో ప్రధానం అయినవి, మాత్రమే చూడాలి, కొనాలి, రుచులను అనుభవించాలి. అనవసరం అప్రధానం అయిన వాటిని వదిలి వేయాలి. అన్నీ కావాలి అంటే అసలైంది పోతుంది.

నియంత్రణ ద్వారా ఆన్ని రోజుల్లో మనం వెళ్లినచోట ప్రత్యేకం, అయిన వాటిని చూడటానికి, కొనడానికి అవకాశం ఉంటుంది. ఖర్చులు కూడా ఒక రోజు ఒకే వ్యక్తి చేతి నుండి పెట్టాలి అందరూ మనీ షేర్ చేసే టూర్ ఆయినా అందరి

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

డబ్బును ఒక వ్యక్తి ద్వారా ఖర్చు పెట్టాలి. అలా అని అన్ని రోజులు ఒకే వ్యక్తి ఖర్చు పెట్టవద్దు. ఒక్కో రోజు ఒక్కో వ్యక్తి బాధ్యత తీసుకోవాలి. అప్పుడే అందరికి సమాన బాధ్యత ఉంటుంది. అందరికి టూర్ పై అవగాహన వస్తుంది లేకపోతే ఒక వ్యక్తిపై ఆధార పడవలసి వస్తుంది.

4.6 గాలి నుండి రక్షణ

విహారయాత్రలో తిరిగేటప్పుడు బస్, ట్రైన్, ప్రైవేట్ వెహికిల్ లేదా లోకల్ ట్రాన్స్ పోర్ట్ లలో ప్రయాణం చేసేప్పుడు వాహనం అద్దాలను మూసి ఉంచాలి. ఫోటోలు తీసుకునేప్పుడు తెరిచి ఫోటోలు తీసుకోవడం పూర్తి అయ్యాక మరచి పోకుండా క్లోస్ చేయాలి ఎందుకంటే కొత్త ప్రాంతంలో గాలి ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ప్రయాణంలో మీరు నిద్రలోకి జారుకుంటే మీ వస్తువులు ఫోన్ బ్యాగ్ లాంటివి బయటకి పడిపోకుండా ఉంటుంది

4.7 పోటోలు వీడియోలే కాదు తన్మయత్వం ముఖ్యం :

విహారయాత్రకి వెళ్ళినప్పుడు ఫోటోలు వీడియోలు చిత్రీకరణ ముఖ్యమైనదే. కానీ ఆ స్థలాన్ని అనుభవించడం అంతకన్నా ముఖ్యమనే విషయం గుర్తించాలి. ముందుగా మీరు వెళ్లిన ఆధ్యాత్మిక, చారిత్రక, ప్రాకృతిక వాతావరణాన్ని తన్మయత్వం చెందాలి మీ శరీరం ఇప్పుడు అక్కడే ఉంది మనసును కూడా అందులో లీనం చేసినప్పుడే యాత్ర సఫలం అవుతుంది. చక్కగా స్థలాన్ని ఫీల్ అవుతూ అవసరమైన ఫోటోలు వీడియోల తీసుకోవాలి. కొందరు ఉత్సాహంగా అక్కడి విశేషాలు దూరంలో ఉన్న వాళ్ళవారికి చూపడం కోసం వీడియో కాల్స్ చేస్తారు. ఈ రోజుల్లో అన్ని ప్రదేశాల వీడియోలు ఇంటర్నెట్ యుట్యూబ్ ల్లో కోకొల్లలుగా ఉన్నాయి. మీరే చూపాల్సిన అవసరం లేదు. మీరు వీడియో కాల్స్ చేయడం వల్ల అవతలి వారికి ఎలాగూ ఈ ఫీల్ రాదు. ఇంత ఖర్చు పెట్టుకొని వచ్చిన మీరు తన్మయత్వం మిస్ అవుతారు ఇలాంటివి మానుకోవాలి.

ఉదాహరణకు నేను కాశీ వెళ్ళినప్పుడు గంగా హారతి కార్యక్రమం హాజరయ్యాను అక్కడ చాలా మంది వాళ్ల స్నేహితులకు, కుటుంబం సభ్యులకు వీడియో కాల్స్ చేసి చూపిస్తున్నారు. అవతల నుండి పూర్తిగా కనిపించడం లేదు అంటున్నారు వీళ్ళు ఇటు అటూ తిరుగుతూ టైమ్ వేస్ట్ చేసుకుంటున్నారు. ఆ

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

సమయంలో ఆ ప్రదేశంలో అక్కడ ఉండి ఆ ఆధ్యాత్మికతను మనం అనుభవించకపోతే ఏం లాభం? అక్కడ లేని వాళ్ళ కోసం ఉన్నవాళ్లు నష్ట పోవడం సమంజసమా? అలాగే టూర్ తిరిగేటప్పుడు ఫోటో దిగిన వెంటనే స్టేటస్ లు పెట్టడం వాటికి వచ్చే రిప్లైలు చూసుకోవడం టైం వేస్ట్ పని. అవసరం అనుకుంటే మొత్తం ఫోటోలు ఒకేసారి హెూటల్ కి వచ్చాక చూసుకొని సోషల్ మీడియాలో పోస్ట్ చేసుకోవచ్చు, టూర్ కి వెళ్ళినప్పుడు మళ్ళీ వచ్చినప్పుడు కవర్ చేద్దాం అనుకోవద్దు మళ్ళీ రావడం నీ చేతిలో ఉండదు రావచ్చు రాకపోవచ్చు. అందుకే వెళ్ళినప్పుడే తనివితీరా టూర్ ని ఎంజాయి చేయాలి, పాటోలు వీడియోలు నిషేధం అన్న చోట నియమాలను పాటించాలి ప్రత్యేకంగా సెల్ఫీ పాయింట్ లు ఉంటాయి వాటిని ఉపయోగించు కోవాలి.

పవిత్ర కాశీ నగరంలో వ్యాసకర్త

4.8 ఆహారం:

టూర్స్ లలో ప్రధానంగా ఆహారం గురించి చెప్పాలి ఇది రెండు రకాలు ఒకటి ప్రయాణంలో ఆహారం, వెళ్లిన చోట లభించే ఆహారం. ప్రయాణం విషయానికి వస్తే అప్ జర్నీలో మనం ఇంటి నుండే ఆహారం తీసుకొని వెళ్ళడం మంచిది , ట్రైన్స్ లో విమానాల్లో రోడ్డు పక్కన అందుబాటులో ఉండే హోటల్స్ లో మనకు క్వాలిటీ ఫుడ్ దొరకదు పైగా ధరలు కూడా ఎక్కువగా వుంటాయి. ఒక ఐదుగురు హోటల్ లేదా దాబా లో తింటే ఏం లేదన్న కనీసం వెయ్యి రూపాయలు అవుతుంది. అదే అయిదుగురు డిఫరెంట్ పదార్థాలు ఇంటి నుండి తెస్తే మంచిది. ఇలా ఇంటి నుండి ఆహార పదార్థాలు తెస్తే వాటిని విడిగా వేరే చేతి సంచిలో పెట్టుకోని రావాలి. మెయిన్ లగేజీ లో పెట్ట కూడదు. ఇలా పెడితే లీకయి బ్యాగ్, బట్టలు పాడవుతాయి. అలాగే ప్రతిసారీ మెయిన్ లగేజ్ బ్యాగ్ ఓపెన్ చెయ్యాలి, అదే విడిగా చేతిసంచి అయితే ప్రయాణం పూర్తయిపోతే సంచి తిరుగు ప్రయాణంలో మనం కోనే చిన్న చిన్న బొమ్మలకు పని వస్తుంది. అదే సంచిలో కొన్ని డిస్పోజల్ ప్లేట్స్ గిన్నెలు, స్పూన్స్ కొన్ని న్యూస్ పేపర్లు, న్యాప్ కిన్స్ ఉంచు కోవడం మంచిది.

టూర్ కి వెళ్ళిన చోట మన రెగ్యులర్ ఫుడ్ కి కాకుండా అ ప్రదేశంలో ఫేమస్ అయిన ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఉదాహరణకు సముద్ర తీర ప్రాంతాలు వెళ్తే చేపలు హిల్ స్టేషన్ వెళితే పండ్లు ఇలా. అక్కడ ఫేమస్ వంటకం టేస్ట్ చెయ్యాలి. ఆంధ్ర విజయవాడలో ఇడ్లీ తినాలి తెలంగాణా హైదరాబాద్ లో బిర్యానీ తినాలి పూరీ తినాలి రివర్స్ చేస్తే లాభం లేదు. వెళ్లిన చోట బాగా ఎంక్వయిరీ చేసి రెస్టారెంట్ లకు వెళ్ళి భోజనాలు చెయ్యాలి. కానీ ఎక్కువ సమయం వీటికి కేటాయించకూడదు.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

4.9 మాట పొదుపు:

మనం వివిధ ప్రాంతాలకు టూర్స్ కోసం పోయినప్పుడు అక్కడి ఆచార, సంప్రదాయాలను గౌరవించాలి. వేష,భాషా, ఆహార సంస్కృతి గురించి అవహేలనగా మాట్లాడటం తక్కువగా చూడటం ఏదైనా అసౌకర్యం కలిగినప్పుడు అక్కడి మనుషులను భాషను, పద్ధతులను నిందించడం మానుకోవాలి. నెగిటివ్ మాట్లాడటం చేయద్దు. నువ్వు ఆ ప్రాంతానికి కొత్త కనుక కొన్ని అసౌకర్యాలు కలగడం, ఇబ్బందులు రావడం సహజం. అంతమాత్రాన అక్కడి విధానాలే తప్పు అనడం మంచిది కాదు.

5. యాత్ర అనంతర సలహాలు :

దాదాపుగా చాలామంది యాత్రకు సిద్ధంకావడం, యాత్ర తిరగడంలో చూపిన శ్రద్ధ యాత్ర అనంతరం చూపరు. కొత్త ప్రదేశాలను చూడగలగడం క్షేమంగా చేరడం అనేవి గొప్ప లక్ష్యాలు. వాటిని మీ జీవితంలో గొప్ప అచీవ్ మెంట్స్ గా తగిన స్థానం ఇవ్వాలి . టూర్ కి సంబంధించిన ఫోటోలు మీ సోషల్ మీడియాల్లో పోస్ట్ చేయాలి టూర్ గడిచిన మొత్తాన్ని విశేషాలను ఒక చిన్నపాటి డైరీ నోట్స్ రాసుకోవాలి . తరువాతి కాలంలో మిమ్మల్ని ఎవరైనా అడిగితే మీ అనుభవాన్ని బట్టి గైడ్ చేయవచ్చు. ఇంకా వీలుంటే మీరు మంచి ఆర్టికల్ రాయవచ్చు. ఇబన్ బటోటా అన్నట్లు ప్రయాణం మిమ్మల్ని మాట్లాడకుండా చేస్తోంది అది తరువాత మిమ్మల్ని కథకులుగా మారుస్తుంది. టూర్ కి సంబంధించిన ఫోటోలు సేవ్ చేసుకోవాలి వృద్ధాప్యంలో ఇవి మానసిక ఆరోగ్యానికి కారణం అవుతాయి. జ్ఞాపకాలే జీవితం.

6. ముగింపు: ఎంత రాసినా కొంత మిగిలే ఉంటుంది జీవితం అన్నట్టు ఎన్ని ప్రయాణాలు చేసినా ఇంకా చూడవలసింది చెప్పవలసింది మిగిలే ఉంటుంది. అందుకే జీవిత ప్రయాణంలో వీలైనన్ని అనుభవాలను పోగు చేసుకునే గొప్ప అవకాశం యాత్ర. అవకాశం వచ్చిన ప్రతిసారి సద్వినియోగం, సంపూర్ణం చేసుకోవాలి. ఒక్క భారత దేశంలోనే ఎన్నో గొప్ప చారిత్రక, ఆధ్యాత్మిక, ప్రాకృతిక

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

స్థలాలు ఉన్నాయి వాటిని విభిన్నంగా ఎంచుకొని వయసు సహకరించినప్పుడే చుట్టేసి రావాలి. విష్ యూ హ్యాపీ జర్నీ.

Works Cited

Maalouf, Amin. *Leo Africanus*. New Amsterdam Books, 1986.
Zola, Émile. *Les Mystères de Marseille*. Hutchinson, 1985.